:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (28.08.2020)

**01.** పల్లవి : ఇదే శిరసు మాణిక్యమిచ్చి పంపె నీకు నాకే !
అద నెరిగి తెచ్చితిని అవధరించవయ్యా !! !! ఇదే శిరసు !!

**02.** చరణం : రామ నినుబాసి నీ రామ నే చూడగా ఆ !
రామమున నిను బాడే రామ రామయనుచు !
ఆమెలుత సీతయని అపుడునే తెలిసి !
నీ ముద్ర ఉంగరము నేనిచ్చితిని !! !! ఇదే శిరసు !!

**03.** చరణం : కమలాప్తకులుడా నీ కమలాక్షి నీపాద !
కమలములు తలబోసి కమలారి దూరె !
నెమకి ఆ లేమను నీ దేవియని తెలిసి !
అమరంగ నీ సేమ మటు విన్నవించితి !! !! ఇదే శిరసు !!

**04.** చరణం : దశరథాత్మజ నీవు దశశిరుని చంపి ఆ !
దశనున్న చెలిగావు దశదిశలు పొగడ !
రసికుడ శ్రీ వేంకట రఘువీరుడా నీవు !
శశిముఖి చేకొంటివి చక్కనాయ పనులు !! !! ఇదే శిరసు !!

\- - -